మరో ఐదు రోజుల్లో నిమజ్జనం

ఏర్పాట్లు ప్రారంభించని బల్దియా.. సమీక్షతోనే సరిపెట్టిన మేయర్, కమిషనర్

వరంగల్, సెప్టెంబర్ 10 : మరో ఐదు రోజుల్లో గణేశ్ నిమజ్జనం జరుగునున్నప్పటికీ బల్దియా ఏర్పాట్లు మొదలు పెట్టలేదు. గ్రేటర్ కార్పొరేషన్ పరిధిలో సుమారు 5 వేలకు పైగా వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసినట్లు అంచనా ఉన్నది. ఈ విగ్రహాలను 24 చెరువుల్లో నిమజ్జనం చేయనున్నారు. వారం క్రితం మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ అశ్విని తానాజీ వాకడే సమీక్ష నిర్వహించి నిమజ్జనానికి చెరువుల వద్ద విస్తృత ఏర్పాట్ల చేయాలని అధికారులను ఆదేశించారు. అయితే ఇప్పటి వరకు అధికారులు చెరువుల వద్ద ఏర్పాట్లు మొదలుపెట్ట లేదు. గ్రేటర్ పరిధిలో నిమజ్జం చేసే చెరువులు గుర్రపు డెక్కతో నిండి ఉన్నాయి. పెద్ద వినాయక విగ్రహాలు నిమజ్జనం చేసే చిన్నవడ్డేపల్లి, కోమటి చెరువు, ఉర్సు చెరువు, కట్ట మల్లన్న, బెస్తం చెరువులతో పాటు బంధం, హసన్‌పర్తి పెద్ద చెరువుల వద్ద ఇప్పటి వరకు పనులు చేపట్టక పోవడం విస్మయాన్ని కలిగిస్తోంది. దీనికి తోడు చెరువుల వద్దకు వెళ్లే రహదారులు గంతలు పడి ఎగుడుదిగుడుగా ఉన్నాయి. మరో ఐదు రోజుల్లో నిమజ్జన కార్యక్రమం ఉన్న నేపథ్యంలో పనులు ప్రారంభించక పోవడంపై నగర వాసుల నుంచి విమర్శలు వస్తున్నాయి. గ్రేటర్ అధికారుల తీరు మారడం లేదని మండిపడుతున్నారు.

చెరువు నిండా పేరుకుపోయిన గుర్రపు డెక్క

ఆత్మహత్యల నివారణ అందరి బాధ్యత : ఎంపీ కావ్య

హనుమకొండ, సెప్టెంబర్ 10 : ఆత్మహత్యలను నివారించడాన్ని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకోవాలని ఎంపీ కడియం కావ్య అన్నారు. ప్రపంచ ఆత్మహత్య నివారణ దినోత్సవం సందర్భంగా ఇండియన్ సైకియాట్రిక్ సొసైటీ ఆధ్వర్యంలో రూపొందించిన వరల్డ్ సూసైడ్ ప్రివెన్షన్ డే పోస్టర్‌ను ఎంపీ హనుమకొండలోని తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇతర దేశాలతో పోలిస్తే భారత దేశంలో ఎక్కువ మంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. ఆత్మహత్య చేసుకునే వారిని ముందుగానే గుర్తించొచ్చని పదే పదే నిరాశగా మాట్లాడడం, క్షణికావేశానికి లోనవ్వడం, తానెందుకూ పనికిరానంటూ చెప్పడం, అందరికీ దూరంగా ఉండడం లాంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకూడదని తెలిపారు. పిల్లలు చదువులో వెనుకబడ్డామనే ఒత్తిడికి లోనుకాకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎంపీ కడియం కావ్య

కోళ్ల ఫామ్స్ నిర్మాణ పనులు నిలిపివేయాలని వినతి

ఆత్మకూరు, సెప్టెంబర్ 10 : లింగమడుగుపల్లి శివారులో నిర్మిస్తున్న కోళ్ల ఫామ్స్‌ను నిలిపివేయాలని, గ్రామస్తులు, రైతులు ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, పోలీసులు, పంచాయతీ కార్యదర్శికి మంగళవారం వినతి పత్రాలు అందజేశారు. ఇక్కడ పని చేసిన పంచాయతీ కార్యదర్శి ఎలాంటి గ్రామ సభ నిర్వహించకుండా కోళ్ల ఫామ్స్ నిర్మాణానికి అనుమతులు ఇచ్చారని వారు ఆరోపించారు. వెంటనే ఆపాలని విజ్ఞప్తి చేశారు.

బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

భీమదేవరపల్లి, సెప్టెంబర్ 10 : ముల్కనూరు మాజీ ఎంపీటీసీ అప్పని పద్మ అత్త అమృతమ్మ, అదే గ్రామంలో గిరబోయిన అరుణ్ ఇటీవల మరణించగా వారి కుటుంబసభ్యులను మంగళవారం హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్ కుమార్ పరామర్శించారు. జడ్పీ మాజీ చైర్మన్ మారపల్లి సుధీర్‌కుమార్, మాజీ ఎంపీపీ సంగ సంపత్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మండల సురేందర్, గూడ రాజ్‌కుమార్, దార్న శ్రీనివాస్, గూడెల్లి రాజిరెడ్డి, మాడుగుల అశోక్ పాల్గొన్నారు.

అమృతమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సతీశ్ కుమార్

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED HOSPITAL STAFF

jobs Apply Now!

★Lab Technicians - Boys, Pharmacy Boys (మందుల షాపు) OT Boys కావలెను. సంప్ర : GUARDIAN HOSPITAL, Mulugu 'X' Road, Warangal. 12 to 2 PM.
NTW-0427

CHANGE OF NAME

I, RIYANA BEGUM (New Name) previously called MD RIYANA BEGUM (Old Name) and Residing at H.No 35-6-607, Amaravathi Nagar, Opp: Tulasi Bar, Hanamkonda, Hanumakonda District-506009, Telangana, India., and solembly declare.

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం 16 K to 18K, ఏజెంట్ కమిషన్ 6K Ph: 9640258899/9640468899.
NT-331762

CHANGE OF NAME

★ I, PREM CHANDU VELPULA (New Name) previously called VELPULA CHANDUSAI (Old Name) H.No. 7-1-360/48, Padmakshi Colony, Lakshmipuram Colony, Hanamkonda Manda, Hanumakonda Dist. - 506 001. T.S, and solemnly declare.
NTW-000

CHANGE OF NAME

★ I, MOHAMMED SULEIMAN (Name) SALEEM (Surname) (New Name) S/o MOHAMMED SALEEMUDDIN Previously called MOHAMMED SULEIMAN SALEEM (Old Name) R/o H.No. 1-8-295/1, Masha Allah Manzil, Balasamudram, Hanamkonda, Hanumakonda Dist. -506 001. T.S, and solemnly declare.
NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

పరకాల : రజకవాడలో ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

శాయంపేట : ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేస్తున్న బీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర నాయకుడు శివ, నేతలు

కాజీపేట : సిదార్థనగర్‌లో నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు, తదితరులు

ఆత్మకూరు : నీరుకుళ్లలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేస్తున్న పంచాయతీ కార్యదర్శి పొరెడ్డి జితేందర్‌రెడ్డి

వీర వనితకు ఘన నివాళి

- **జిల్లా వ్యాప్తంగా చాకలి ఐలమ్మ వర్ధంతి**
- **చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసిన నాయకులు**

నమస్తేతెలంగాణ నెట్‌వర్క్ : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతిని జిల్లా వ్యాప్తంగా మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఊరూరా ఆమె చిత్రపటాలు, విగ్రహాలకు స్థానిక నాయకులు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. శాయంపేట మండల కేంద్రంలోని ఐలమ్మ విగ్రహానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పూలమాల వేసి నివాళులర్పించారు. గొప్ప వీర వనిత చాకలి ఐలమ్మ అందరికీ ఆదర్శమని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు దూదిపాల బుచ్చిరెడ్డి, చల్లా చక్రపాణి, పోలెపల్లి శ్రీనివాస్ రెడ్డి, చిందం రవి, మారెపల్లి రవీందర్ పాల్గొన్నారు. అలాగే, బీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర నాయకుడు కొమ్ముల శివ, మాజీ ఎంపీపీ బాసాని చంద్రప్రకాశ్, రవి కూడా ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వీరయ్య, రమేశ్, అశోక్, కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ధర్మసాగర్ మండలం పెద్దపెండ్యాలలో ఐలమ్మ విగ్రహానికి స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య పూలమాలవేసి నివాళులర్పించారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మునిగెల రాజు ముదిరాజ్, నాయకులు ఆకారపు ప్రశాంత్, సదన్ గౌడ్, కమలేశ్, సుమన్, రవిచందర్, రాజు, శ్రీకాంత్ పాల్గొన్నారు. హనుమకొండలోని అంబేద్కర్ జంక్షన్‌లో బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సంపత్, అరుంధతి, పద్మజాదేవి, వనజ, నాగరాజు, హరిప్రసాద్ పాల్గొన్నారు. కాజీపేటలోని ఫాతిమానగర్ చౌరస్తాలో చాకలి ఐలమ్మ విగ్రహ ప్రతిష్ఠ కమిటీ చైర్మన్ నార్లగిరి రామలింగం ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం నిర్వహించగా మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు పాల్గొని ఆమె చిత్ర పటానికి నివాళులర్పించారు. అఖిల పక్షం నాయకులు నార్లగిరి రమేశ్, గబ్బెట శ్రీనివాస్, మిట్టపలి రమేష్ కుమార్, అఫ్జల్, మాచర్ల ప్రభాకర్, ఉడుతల బాబురావు, చాంద్‌పాషా, జీవన్, భగవాన్, గడ్డం అశోక్, సదానందం, సంపత్, కనుకరాజు, వినయ్, రజక సంఘం నాయకులు సమ్మయ్య, రుద్రాక్ష, యాకూబ్, సదానందం, తిరుపతి, సురేందర్ పాల్గొన్నారు. అలాగే, కమలాపూర్‌లో జరిగిన కార్యక్రమంలో రజక నాయకులు రాజు, సురేశ్, రాకేశ్, రమాకాంత్, రాజేందర్, ఐలయ్య, చంద్రమౌళి, సుభాష్, సాంబయ్య, కొంరయ్య, మహేందర్ పాల్గొన్నారు. ఎల్కతుర్తిలో జరిగిన కార్యక్రమంలో రజక సంఘం గ్రామ అధ్యక్షుడు తంగళ్లపల్లి రాజ్‌కుమార్, అంచనగిరి నరసింహులు, బోనగిరి ఐలయ్య, అంచనగిరి రవి, సల్మాన్, బోనగిరి సమ్మయ్య, అంచనగిరి వెంకట్, బోనగిరి కుమారస్వామి, బోనగిరి వెంకటేశ్, గూడెపు తిరుపతి, తంగెళ్లపల్లి జంపయ్య, తంగెళ్లపల్లి రమేశ్, కడారి రాజు, గొడిశాల యాదగిరి, లోకిని సూరయ్య, శనిగరపు వెంకటేశ్, బండి కుమారస్వామి, కొమురయ్య వినయ్, వినోద్ పాల్గొన్నారు. పరకాలలోని రజక వాడలో రజక సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి, మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి, కౌన్సిలర్లు దామెర మొగిలి, మడికొండ సంపత్‌కుమార్, రజక నాయకులు పాల్గొన్నారు. భీమదేవరపల్లి మండలం ముల్కనూరు అమరవీరుల స్తూపం వద్ద జరిగిన కార్యక్రమంలో రజక సంఘం మండల అధ్యక్షుడు చేరాల తిరుపతి, నాయకులు గుడికందుల తిరుపతి, గుడికందుల శంకరయ్య, గుడికందుల రాజు, డబ్బ శంకర్, ఎదులాపురం తిరుపతి, కొలుగూరి రాజు, బొల్లంపల్లి రమేశ్, శనిగరం సదానందం, రచ్చ సంపత్, కొదురుపాక సాధన్, ముజ్జిక సంపత్, పోలు శ్రీకాంత్ పాల్గొన్నారు. ఆత్మకూరు మండల కేంద్రంలో రజక సంఘం అధ్యక్షుడు పరికిరాల సంపత్, మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు, మాజీ ఎంపీటీసీ పరికిరాల రజితావాసు ఆధ్వర్యంలో నీరుకుళ్ల రైతు వేదికలో పంచాయితీ కార్యదర్శి పొరెడ్డి జితేందర్‌రెడ్డి, శనిగరపు వీరన్న ఆధ్వర్యంలో ఐలమ్మ వర్ధంతి నిర్వహించారు. ఏఈవో సాధన పాల్గొన్నారు. గ్రేటర్ 65 డివిజన్ పరిధి దేవన్నపేటలో మడేలేశ్వర రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పోలెపెల్లి రాజు మైఖేల్, భూపాల్‌గౌడ్ పాల్గొన్నారు.


శాయంపేట : ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

ధర్మసాగర్ : ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టీ రాజయ్య

నయీంనగర్ : అంబేద్కర్ సెంటర్‌లో చాకలి ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీసీ నాయకులు

కమలాపూర్ : చాకలి ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రజకులు

ఎల్కతుర్తి : ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వివిధ సంఘాల నాయకులు

భీమదేవరపల్లి : ముల్కనూరులో చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రజక, దళితసంఘాల నాయకులు

హసన్‌పర్తి : ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రజక సంఘం సభ్యులు

హమ్మయ్య.. సీసీ కెమెరాలు పనిచేస్తున్నయ్..

'నమస్తే' కథనానికి స్పందన

శాయంపేట, సెప్టెంబర్ 10 : శాయంపేట బస్టాండ్ సెంటర్‌లో సీసీ కెమెరాలకు ఎట్టకేలకు మరమ్మతులు చేపట్టారు. ఈ జంక్షన్‌లోని సీసీ కెమెరాలు కొంత కాలంగా పనిచేయడం లేదు. ఈ క్రమంలో 'మూడో కన్ను.. నేల చూపు' పనిచేయని సీసీ కెమెరాలు' శీర్షికన గత నెల 25న నమస్తేలో ప్రత్యేక కథనం ప్రచురితమైంది. దీనికి ఎస్సై ప్రమోద్‌కుమార్ స్పందించారు. టెక్నీషియన్‌ను పిలిపించి మంగళవారం సీసీ కెమెరాలకు మరమ్మతులు చేయించారు. పోలీస్‌స్టేషన్ నుంచి నిత్యం మానిటరింగ్ చేస్తామని తెలిపారు.

అరెస్టు చూపిస్తున్న పోలీసులు

27.50క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

ఆత్మకూరు, సెప్టెంబర్ 10 : నీరుకుళ్ల క్రాస్ వద్ద మంగళవారం రేషన్ బియ్యం పట్టుకున్నట్లు సీఐ సంతోశ్‌కుమార్ తెలిపారు. మంచిర్యాల జిల్లాకు చెందిన ఆల్లోల రాజేశ్, అరవింద్ నర్సంపేటలో 27.50 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి బొలెరో వాహనంలో సిరోలుకు తీసుకెళ్తుండగా పట్టుకున్నామన్నారు. బియ్యం, వాహనాన్ని సీజ్ చేసి ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు సీఐ తెలిపారు.

అంతిమయాత్రలో అశోక్ పెద్ద కూతురు హారిక

తండ్రికి తలకొరివి పెట్టిన కూతురు

ఎల్కతుర్తి, సెప్టెంబర్ 10 : మండలంలోని చింతలపల్లి గ్రామానికి చెందిన విలేకరి హింగె అశోక్ రెండు రోజులక్రితం మృతిచెందగా మంగళవారం అంత్యక్రియలు నిర్వహించారు. అశోక్‌కు భార్య పద్మ, ఇద్దరు కూతుళ్లు హారిక, అక్షయ ఉన్నారు. అశోక్ మృతదేహానికి అతడి పెద్ద కూతురు హారిక తలకొరివి పెట్టింది.

వ్యభిచార ముఠా గుట్టురట్టు

నయీంనగర్, సెప్టెంబర్ 10 : గోపాలపురం శివసాయి కాలనీలోని ఓ ఇంట్లో వ్యభిచారం నిర్వహిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్, కేయూసీ పోలీసులు సంయుక్తంగా దాడి చేసి ఇద్దరిని అరెస్టు చేశారు. మహబూబాబాద్ జిల్లా కందికొండకు చెందిన విటుడు వంగనూరి పవన్(26) ఒక మహిళతో ఒప్పందం కుదుర్చుకుని వ్యభిచారం చేస్తుండగా పోలీసులు దాడి చేసి బాధిత మహిళను కాపాడి నిర్వాహకురాలు తిమ్మాపురం లలిత(40)ను కేయూ పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఏసీపీ మధుసూదన్ మాట్లాడుతూ ఎవరైనా ఆర్గనైజ్డ్ వ్యభిచారం చేయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం ఇన్‌స్పెక్టర్ సార్ల రాజు, ఆర్‌ఎస్సై భానుప్రకాశ్, సిబ్బందిని అభినందించారు.

పీవీ విజ్ఞాన కేంద్రం త్వరగా ఏర్పాటు చేయాలి

కలెక్టర్ ప్రావీణ్య

భీమదేవరపల్లి, సెప్టెంబర్ 10 : పీవీ విజ్ఞానకేంద్రం ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. మంగళవారం మండలంలోని వంగర గ్రామంలో మాజీ ప్రధాని పీవీ నరసింహారావు స్మారకార్థం నిర్మిస్తున్న పీవీ విజ్ఞాన కేంద్రాన్ని పరిశీలించారు. ఆడిటోరియం, యాంఫీ థియేటర్, సైన్స్, మ్యూజియం, గ్యాలరీ, మెడిటేషన్ సెంటర్, క్రీడాస్థలం తదితర నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలన్నారు. అనంతరం వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. రోగులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఎక్స్‌రే యంత్రం పనిచేయడం లేదని వైద్య సిబ్బంది చెప్పగా, మరమ్మతులు చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేసి పంపించాలని వైద్యాధికారులను ఆదేశించారు. భీమదేవరపల్లి కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలను సందర్శించారు. తరగతి గదులు, కిచెన్, పాఠశాల ఆవరణను పరిశీలించారు. అమ్మ ఆదర్శ పాఠశాల పథకంలో భాగంగా మంజూరైన నిధులతో చేపట్టిన గదుల మరమ్మతులు, టాయిలెట్స్ నిర్మాణం, విద్యుత్ పనులను గూర్చి పాఠశాల స్పెషల్ అధికారి సంగం జ్యోతిని అడిగి తెలుసుకున్నారు. డీఈవో వాసంతి, డీఎంహెచ్‌వో లలితాదేవి, ఆర్డీవో వెంకటేశ్, తహసీల్దార్ ప్రవీణ్, ఎంపీడీవో వీరేశం, ఎంఈవో నాగరాజు, పంచాయతీ కార్యదర్శి గుడికందుల మధు పాల్గొన్నారు.

పీవీ విజ్ఞానకేంద్రం నిర్మాణ పనులపై అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రావీణ్య

ఎల్‌ఎండీ నుంచి సాగునీరు విడుదల

- **కాకతీయ కాలువకు వెయ్యి క్యూసెక్కులు**
- **జిల్లాకు చేరిన జలాలు**
- **అన్నదాతల్లో భిన్నాభిప్రాయాలు**

హనుమకొండ సబర్బన్, సెప్టెంబర్ 10 : కరీంనగర్‌లోని లోయర్‌మానేరు డ్యాం నుంచి ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన సాగు నీటి వనరు అయిన కాకతీయ కాల్వకు అధికారులు నీటిని విడుదల చేశారు. ప్రస్తుతం వెయ్యి క్యూసెక్కుల నీటిని మాత్రం విడుదల చేయగా, జిల్లాకు చేరుకున్నాయి. ఎల్‌ఎండీ పూర్తి స్థాయి నీటి సామర్థ్యం 24.3 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 23.5 టీఎంసీల నీటి నిల్వ ఉంది. నీటి విడుదలపై రైతుల్లో భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గత ఏడాది వర్షాలు లేక యాసంగి పంటలు సగం కూడా పండలేదు. ఈ సారి వర్షాకాలం మొదలైనప్పటి నుంచి తుప్పురు వానలే పడ్డాయి. వరదలు వచ్చే స్థాయిలో వర్షాలు పడలేదు. బావులు, బోర్లు ఉన్న రైతులు మాత్రమే నాట్లు వేసుకున్నారు. కాకతీయ కాల్వ ఆయకట్టు పెద్ద మొత్తంలో పడావుగానే ఉంది. ఈ తరుణంలో నీటిని విడుదల చేయడం వల్ల వృథా అవుతాయని అన్నదాతలు అంటున్నారు. వచ్చే యాసంగి సీజన్‌లో పూర్తి స్థాయి ఆయకట్టుకు ముందస్తుగానే నీటిని ఇవ్వొచ్చని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇలా కాకుండా వర్షాకాలం పంట చివరికి వచ్చే సందర్భంలో వదిలినా ప్రయోజనం ఉంటుందంటున్నారు.

జిల్లాకు చేరిన గోదావరి జలాలు

బాలసముద్రంలో క్యూలో ఉన్న స్వచ్ఛ ఆటోలు

బారులు తీరిన స్వచ్ఛ ఆటోలు

చెత్త డంపింగ్ కోసం గంటల తరబడి నిరీక్షణ

వరంగల్, సెప్టెంబర్ 10 : బాలసముద్రంలోని సెకండ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌లో స్వచ్ఛ ఆటోలు మంగళవారం బారులు తీరాయి. గంటల తరబడి చెత్త డంపింగ్ కోసం వేచి ఉండాల్సి వచ్చింది. వరంగల్, హనుమకొండ ప్రాంతాల నుంచి అన్ని ఆటోలు బాలసముద్రం ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌కు వస్తున్నాయి. పోతన నగర్‌లోని సెకండ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌ను ప్రారంభించి ఏడాది కావస్తున్నా చిన్న చిన్న పెండింగ్ పనులను గ్రేటర్ అధికారులు పూర్తి చేయక పోవడంతో అందుబాటులోకి రాలేదు. దీంతో నగరంలోని స్వచ్ఛ ఆటోలు అన్ని బాలసముద్రానికి వస్తుండడంతో గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోంది.

సైబర్ మోసం

ఆత్మకూరు, సెప్టెంబర్ 10 : సీతారాంపురం గ్రామానికి చెందిన ఎల్లబోయిన రమేశ్ తన అకౌంట్ నుంచి సైబర్ నేరగాళ్లు డబ్బులు మాయం చేశారని మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. 21.10.2023లో సైబర్ నేరగాళ్లు రమేశ్ అకౌంట్‌ను హ్యాక్ చేయడంతో ఫోన్ పే పని చేయలేదు. 28.10.2023 బ్యాంకు వెళ్లి రూ.49,650 డ్రా చేసేందుకు ప్రయత్నిస్తే అకౌంట్ జీరో బ్యాలెన్స్ ఉందని బ్యాంకు అధికారులు చెప్పారు. వెంటనే 1930కు ఫోన్ చేసి ఫిర్యాదు చేసినట్లు రమేశ్ చెప్పాడు. కాగా, సైబర్ మోసం చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని బాధితుడు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

ధర్మసాగర్‌లో వైద్య శిబిరం

ధర్మసాగర్, సెప్టెంబర్ 10 : మండల కేంద్రంలో మంగళవారం పీహెచ్‌సీ డాక్టర్ గోపీనాథ్ వైద్యశిబిరం నిర్వహించారు. సుమరు 55 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమాన్ని జడ్పీ సీఈవో, ఎంపీడీవో పరిశీలించారు.

సస్యరక్షణ చర్యలు తీసుకోవాలి

పరకాల, సెప్టెంబర్ 10 : వరుస వర్షాల నేపథ్యంలో పంటల్లో సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు వీరన్న, శ్రావణ్ హరి అన్నారు. పరకాల, నడికూడ మండలాల్లో పత్తి, మిర్చి పంటలను పరిశీలించారు. సాగులో సమస్యలు ఉంటే వ్యవసాయ అధికారుల సూచనల మేరకు మందులు పిచికారీ చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ అధికారులు అశ్విని, ఏడీఏ రవీందర్‌రెడ్డి, పరకాల, నడికూడ ఏవోలు శ్రీనివాస్, జైసింగ్ పాల్గొన్నారు.

రాస్తారోకో చేస్తున్న వల్భాపూర్ గ్రామస్తులు

అంతర్గత రోడ్డు నిర్మించాలని రాస్తారోకో

ఎల్కతుర్తి, సెప్టెంబర్ 10 : మండలంలోని వల్భాపూర్ మధ్య నుంచి చేపడుతున్న నేషనల్ హైవే-563 మధ్యలో అంతర్గత రోడ్డు(అండర్ పాస్) నిర్వహించాలని మంగళవారం గ్రామస్తులు జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. వల్భాపూర్ నుంచి ప్రధాన రహదారి వెళ్తుండడంతో గ్రామం రెండుగా చీలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీని వల్ల గ్రామంలో జాతీయ రహదారి దాటడానికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అంతేకాక వీరనారాయణపూర్, దండేపల్లి వెళ్లే ప్రజలు సూరారం, పెంచికల్‌పేట బైపాస్ నుంచి రావాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ జగత్‌సింగ్, ఎస్సై రాజ్‌కుమార్ అక్కడికి చేరుకుని ఆర్డీవోకు పరిస్థితిని వివరిస్తామని నచ్చజెప్పడంతో గ్రామస్తులు ఆందోళన విరమించారు.

వరంగల్ మీదుగా 12 స్పెషల్ రైళ్లు

కాజీపేట, సెప్టెంబర్ 10 : వచ్చే నెల దసరా, దీపావళి పండుగల నేపథ్యంలో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని కాజీపేట టౌన్, వరంగల్ రైల్వేస్టేషన్ మీదుగా పలు వీక్లీ స్పెషల్ రైళ్లను నడిపిస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. ప్రయాగ్‌రాజ్- బెంగళూరు- ప్రయాగ్‌రాజ్ రైల్వేస్టేషన్ల మధ్య 04131/04132 నంబర్లతో అక్టోబర్ 13 నుంచి నవంబర్ 20 వరకు 12 వీక్లీ రైళ్లను రైల్వేశాఖ నడిపించనుంది. ప్రయాగ్‌రాజ్ రైల్వే స్టేషన్‌లో ప్రతి ఆదివారం, బెంగళూర్‌లో ప్రతి బుధవారం ఈ ప్రత్యేక రైళ్లు బయలు దేరనున్నాయి. ఇవి మాణిక్‌పూర్, సట్నా, కట్నీ, జబల్‌పూర్, ఇటార్సీ, నాగపూర్, బల్లార్షా, సిర్‌పూర్ కాగజ్‌నగర్, బెల్లంపల్లి, మంచిర్యాల, వరంగల్, ఖమ్మం, విజయవాడ, చీరాల, ఒంగోలు, గూడూర్, పెరంబుదూర్, కట్‌పాడ్, జోలార్‌పేట, కృష్ణరాజపురం రైల్వే స్టేషన్లలో ఆగుతాయని, ఈ రైళ్లకు సెకండ్ ఏసీ, థర్డ్ ఏసీ, స్లీపర్ క్లాస్ బోగీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

గ్రామ పంచాయతీకి ఫ్రీజర్ అందజేత

ఐనవోలు, సెప్టెంబర్ 10 : ఒంటిమామిడిపల్లి మాజీ సర్పంచ్ ఆడెపు దయాకర్ గ్రామ పంచాయతీకి ఫ్రీజర్‌ను బహూకరించారు. దయాకర్ తండ్రి ఆడెపు సుధాకర్ జ్ఞాపకార్థం రూ. 80 వేల విలువైన డెడ్‌బాడీ ఫ్రీజర్‌ను మంగళవారం ప్రత్యేక పరిపాలనాధికారి, ఎంపీవో రఘుపతిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి బుర్ర వేణుకు అందజేశారు.


ఫ్రీజర్‌ను అందజేస్తున్న మాజీ సర్పంచ్ ఆడెపు దయాకర్

చట్టాలపై అవగాహన ఉండాలి

నయీంనగర్/హసన్‌పర్తి, సెప్టెంబర్ 10 : మహిళలకు చట్టాలపై అవగాహన ఉండాలని సఖీ సెంటర్ కేస్ వర్కర్ వినీల అన్నారు. లష్కర్ సింగారంలో ఆర్పీ కల్పన ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. లీగల్ కౌన్సిలర్ శ్రీదేవి పాల్గొన్నారు. అలాగే, ఎర్రగట్టుగుట్టలోని శివానీ జూనియర్ కళాశాలలో విద్యార్థినులకు సెంటర్ అడ్మిన్ హైమావతి, కేస్ వర్కర్ హరిత అవగాహన కల్పించారు.